విశాల భారతి Real Talk
రియల్ టాక్
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily
4
ఆదివారం,
27.04.2025
హైదరాబాద్






# కార్పొరేట్ కంపెనీలకు మార్గదర్శి... శాంతాశ్రీరాం

**సాధారణ ఉద్యోగులను సమర్థవంతులుగా తీర్చిదిద్దిన వైనం**

**లాభనష్టాలు బేరీజు వేసుకునే నయా కార్పొరేట్ కంపెనీలకు ఆదర్శం**

**ఉద్యోగుల సంక్షేమమే కంపెనీ విజయానికి నాందిగా భావిస్తున్న నిర్మాణ సంస్థ శాంతాశ్రీరాం**

**విశాలభారతి, హైదరాబాద్ :** కార్పొరేట్ యుగంలో ఉద్యోగ భద్రతనే కరువైన ఈ రోజుల్లో... నగరానికి చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీ సంస్థ తమ ఉద్యోగులను కంటికి రెప్పలా చూసుకుంటుంది. ఉద్యోగులు అంటే తమ సంస్థలో పనిచేసేవారు అన్నట్లుగా కాకుండా తమలాగే పరితపించేవారేనని అంచెంచలమైన విశ్వాసంతో అక్కున చేర్చుకుంది. అలా ఉద్యోగులపై ఆ సంస్థ పెట్టుకున్న నమ్మకమే... వారంతా ఉద్యోగాన్ని భారంగా చూడకుండా బాధ్యతగా నిర్వర్తించేలా ప్రోత్సహించింది. కంపెనీ ప్రారంభించిన తొలినాళ్లలో సాధారణ ఉద్యోగులుగా అడుగుపెట్టిన వారే... ఇప్పుడు కంపెనీలో అంచెలంచెలుగా ఎదుగుతూ కంపెనీ విజయాల్లో పాలు పంచుకుంటున్నారు. అలా ఒకరో ఇద్దరు అనుకుంటే పొరపాటే. కంపెనీ ప్రారంభమైన వారిలో సగానికి పైగా అదే తరహాలో సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న వారే ఉన్నారంటే ఉద్యోగుల గొప్పతనం అనడం కంటే కంపెనీపై వారికి ఉన్న విశ్వాసమేనని చెప్పాలి. ఒకే చోట రెండూ, మూడేళ్లకు మించి పనిచేయని ఈ రోజుల్లోనూ దశాబ్ధాల కాలంగా ఒకే కంపెనీతో కలిసి జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకున్నరు. ఉద్యోగ భద్రత కల్పిస్తూనే, అవసరాలను గుర్తించి ఉద్యోగులను వెన్నుతట్టి ప్రోత్సహించే ఆ కంపెనీ విధానాలే... వారికి నమ్మకమైన మానవ వనరులను కలిగి ఉండేలా చేసింది. హైదరాబాద్ నిర్మాణ రంగంలో 30ఏళ్ల అనుభవం కలిగిన శాంతా శ్రీరాం సంస్థ ఎన్నో విజయాలు సొంతం చేసుకున్నా... సాధారణ ఉద్యోగులను కూడా అత్యంత శక్తివంతులుగా తీర్చిదిద్ది సమర్థవంతులను ఎప్పటికీ వదులుకోవద్దనే కార్పొరేట్ సూత్రాన్ని బోధిస్తుంది. నేటీ పోటీ ప్రపంచంలో తమ అవసరాలకు ఉద్యోగం పేరిట శ్రమజీవులుగా మార్చుతున్నాయే తప్పా... ఉద్యోగుల బాగోగులను పట్టించుకోని ఎన్నో కంపెనీలు ఎంతో మందికి తారసపడుతూనే ఉంటాయి. వీటన్నింటికి భిన్నంగా, ఉద్యోగుల సంక్షేమే తమ ఎదుగుదలకు పునాది, వారు చూపుతున్న నమ్మకమే కంపెనీ విజయ సోపానాలుగా భావించి సుదీర్ఘకాలంగా తమతో నడిపిస్తూనే ఉంది. అలా గడిచిన మూడు దశాబ్ధాల శాంతాశ్రీరాం నిర్మాణ సంస్థతో కలిసి పనిచేసేలా ఎంతో మందిని నడిపించి ఆదర్శవంతంగా నిలుస్తోంది. గడిచిన రెండున్నర దశాబ్ధాల కాలంగా ఒకే కంపెనీతో పనిచేస్తూ, కంపెనీ ఎదుగుదల తమ పురోగతికి నాందిలా భావించి మానవవాదంతో పని కల్పిస్తున్నా శాంతాశ్రీరాం ఉద్యోగులు చెబుతున్న మాటలే నేటితరం యాజమాన్యాలకు మేలికొలుపులా నిలుస్తున్నాయి.

## 23 ఏళ్ల కిందటే సాధారణ మార్కెటింగ్ ఏజెంటుని



హైదరాబాద్ నిర్మాణ రంగంలో 1995లో అడుగుపెట్టిన శాంతాశ్రీరాంలో సాధారణ మార్కెటింగ్ ఏజెంట్ స్థాయిలో 2002లో చేరాను. అప్పటికి నా జీతం నాలుగు అంకెలే. కానీ కంపెనీతో మొదలైన ప్రయాణంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నా... ఏనాడు యాజమాన్యం ఉద్యోగులను శ్రమజీవులుగా చూడలేదు. తమలాగే కింది నుంచి వచ్చిన నర్సయ్య, లింగయ్య సార్లు ఇద్దరూ కూడా తమలాగే పనిచేస్తూ, స్వేచ్ఛాయుత పని వాతావరణం కల్పించారే తప్పా... తాము కంపెనీ యజమానులమనే భావన కలిగించలేదు. అలా అందరితో కలిసి పనిచేస్తూ తనలాంటి వారిని ఎంతో మందిని కంపెనీ ఎదుగులలో భాగస్వామ్యులను చేశారు. అలా వారితో పనిచేస్తున్న రెండు దశాబ్ధాల కాలంలో ఏనాడు వెనక్కి తిరిగి చూసుకోవాలనే ఆలోచన, అవసరం రాలేదంటే తమపై కంపెనీ చూపిన విశ్వాసం, నమ్మకమేనని చెప్పాలి. ఇన్ని సంవత్సరాలలో తామొక సాధారణ ఉద్యోగులమేననే భావన కలగలేదంటే మేనేజ్‌మెంట్ చూపే ప్రేమాభిమానాలే తమకు కన్నతండ్రిలా అడుగులు వేయించాయి. ఉద్యోగంతోపాటు సముచిత గౌరవంతో తమలాగే ఎదిగే అవకాశాలను కల్పించి ఇవాళ కంపెనీ మార్కెటింగ్ బాధ్యతలను కట్టబెట్టిందంటే శాంతాశ్రీరాం యాజమాన్యానికి ఉన్న విశాలమైన మనసుతోనే సాధ్యం.

- సత్యం దినేష్ కుమార్. మార్కెటింగ్ హెడ్.

## కంపెనీ ఇచ్చిన అవకాశమే నా జీవితానికి మలుపు



ఎన్ఆర్ఐ వద్ద ఆఫీస్ బాయ్‌గా పనిచేస్తున్న నాకు... అప్పడున్న ఆర్థిక ఇబ్బందులు ఉన్నత విద్యాభ్యాసానికి దూరం చేశాయి. కానీ శాంతా శ్రీరాం యాజమాన్యం అక్కున చేర్చుకుని సరికొత్త జీవితాన్నిచ్చింది. 2000లో సాధారణ మార్కెటింగ్ సిబ్బందిగా నియమించి, నాపై కంపెనీ చూపిన నమ్మకాన్ని ఏనాడూ వమ్ము చేయకుండా పనిచేయాలనే స్ఫూర్తి నింపింది. అలా మార్కెటింగ్ టీంలో చేరిన తొలి రోజునే ప్లాట్ విక్రయించడంలో నేను చూపిన నైపుణ్యాన్ని గుర్తించిన కంపెనీ డైరెక్టర్లు లింగయ్య, నర్సయ్య సార్లు ఇద్దరూ వెన్నుతట్టి ప్రోత్సహిస్తూనే ఉన్నారు. రెండు వేల జీతంతో శాంతాశ్రీరాంలో మొదలైన నా ప్రయాణం... ఇప్పటికీ ఉద్యోగులం కంటే శాంతాశ్రీరాం కుటుంబంలో సభ్యులమనే భావనతో పనిచేయగలుగుతున్నామంటే తమపై యాజమాన్యానికి ఉన్న నమ్మకమేనని చెప్పాలి. ఆనాడు మార్కెటింగ్ శాఖలో అవకాశం ఇచ్చి ప్రోత్సహించడంతోనే ఇవాళ కంపెనీలో కీలక బాధ్యతలను నిర్వర్తించగలిగే స్థాయికి ఎదిగాను.

- పున్న మల్లేష్, జీఎం లీగల్ అండ్ లైజనింగ్

## 13ఏళ్లలో ఏనాడు ఉద్యోగిననే భావనే కలుగలేదు



2013లో అకౌంటింగ్ విభాగంలో చేరాను. అప్పటి నుంచి ఇప్పటివరకు దశాబ్ధ కాలంగా ఏనాడు తానొక ఉద్యోగిననే భావన రాకుండా తమకు బాధ్యతలు అప్పగించింది. శాంతాశ్రీరాం యాజమాన్యం తమపై పెట్టుకున్న నమ్మకమే 13ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో శాంతాశ్రీరాంలో తొలగించినది లేదు. కంపెనీ అంటే కేవలం ఉద్యోగం, బోనస్, ప్రోత్సాహకాలకు పరిమితం కాకుండా సాధారణ ఉద్యోగి అవసరాలను కూడా గుర్తించి, తోచిన విధంగా సాయం చేసే అరుదైన కంపెనీలలో శాంతాశ్రీరాం కూడా ఉంటుంది. కార్పొరేట్ కల్చర్ విస్తరించిన ఈ రోజుల్లో ఇలాంటి కంపెనీలో ఇంకో ఆలోచనే లేకుండా పనిచేస్తున్నామంటే... ఇక్కడ ఉద్యోగులకు కంపెనీ యాజమాన్యం ఇస్తున్న గౌరవమేనని చెప్పాలి. సాధారణ మధ్యతరగతి నేపథ్యం నుంచి వచ్చినవారు యాజమాన్యంలో ఉండటంతో.. ఒక ఉద్యోగి సాధక బాధకాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండి... కంపెనీ అంటే లాభనష్టాల పేరిట లెక్కలు వేసుకోకుండా ఉద్యోగుల సంక్షేమానికి నిరంతరం కృషి చేసే అరుదైన కంపెనీలలో శాంతాశ్రీరాం ఒకటి.

సూర్య ప్రకాశ్, కంపెనీ సీఏ








